www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 20, ఆగస్ట్ 2024 పేజీలు: 04

# ఘనంగా రాఖీ వేడుకలు



**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లాలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సృష్టిలో ఎన్ని బంధాలున్నా రక్తం పంచుకు పుట్టిన అన్నా మిగతా 2లో..

# సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు సమన్వయంతో ముందుకెళ్లాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులతో సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు జిల్లాలో ఎక్కడ నమోదు అయిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పాజిటివ్ కేసు నమోదు అయినా వెంటనే జిల్లా వైద్య అధికారి వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలని సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి పేరు, సెల్ నెంబర్, పూర్తి చిరునామా గ్రూప్ లో పెట్టాలని చెప్పారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తి కుటుంబ సభ్యులతోపాటు చుట్టు పక్కల జ్వరం సర్వే చేయడం, రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరగాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అధికారులు పాజిటివ్ వచ్చిన ఇంటికి చేరుకొని దోమల వ్యాప్తి ఎక్కడి నుండి జరుగుతుందనేది పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యులను బయటకు పంపించి పైరత్రియం స్ప్రే చేయాలని ఆదేశించారు. మిగతా 2లో..





## వ్యవసాయ సాగు నీటి కోసం

# రోడ్డెక్కిన రైతన్నలు..

## వరద కాలువ నీరు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

### పంటపొలాలు ఎండిపోతున్నాయని అన్నదాతల ఆవేదన..

- నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై బైఠాయించిన రైతులు
- నాలుగు కిలోమీటర్ల మేరకు నిలిచిపోయిన వాహనాలు
- ట్రాఫిక్ క్లియర్ చేసిన వేములపల్లి, మాడుగులపల్లి పోలీస్ సిబ్బందులు
- తహసిల్దార్ హామీ మేరకు ధర్నా విరమించిన రైతన్నలు

**మాడుగులపల్లి, ఆగష్టు 19 (నేటి ఫోకస్ న్యూస్):**
నాగార్జున సాగర్ వరద కాలువకు నీటిని విడుదల చేయాలని వివిధ గ్రామాల రైతులు రోడ్డుపై ఆందోళనకు దిగడంతో నాలుగు కిలోమీటర్ల మేరకు వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయిన ఘటన మాడుగులపల్లి మండలం కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ నుండి నేరుగా పలు గ్రామాలను అనుసంధానం చేసుకుంటూ రైతులకు వ్యవసాయ నీరు అందిస్తున్న వరద కాలువ (లో వెల్ కాలువ) కు నీరుని విడుదల చెయ్యాలని, నీరు విడుదల చేసినప్పటికీ కొంతమంది అక్రమార్కులు రైతులకి నీరు అందకుండా కాలువ తూములను ధ్వంసం చేసి నీటిని మళ్లించి అన్యాక్రాంతం చేస్తున్నారని దాని వల్ల తామంతా నష్టపోతున్నామని నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని మిగతా 2లో..



# సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు సమన్వయంతో ముందుకెళ్లాలి

(మొదటిపేజీ తరువాయి..)



ప్రైవేట్ ఆసుపత్రిలో నమోదు అయిన పాజిటివ్ కేసులు జిల్లా వైద్య శాఖకు తెలిస్తేనే నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వైద్య రేటు తెలిపే సూచిక బోర్డులు ఆసుపత్రి ప్రవేశ ద్వారం వద్ద పెట్టాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్లు అధిక సంఖ్యలో జరుగుచున్నాయని వీటిని కట్టడి చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో పని చేసే మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ భద్రత కలిస్తుందని తెలియజేశారు. రాత్రి వేళల్లో పనిచేసే చోట ఒక కానిస్టేబుల్‌ను ఉంచేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. కొత్తగా ఆసుపత్రులు, డయజ్ఞస్టిక్ సెంటర్లు, క్లినిక్‌లు, పాత వాటికి రెన్యువల్ కోరుచు ఆన్లైన్ ద్వారా పెట్టుకున్న దరఖాస్తులు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ పరిశీలించిందన్నారు. దరఖాస్తులో నిబంధనల ప్రకారం సమర్పించిన డాక్యుమెంట్లు, ఫోటోలు పరిశీలించి అన్ని అర్హతలున్న వాటికి కమిటీ ద్వారా ఆమోదం తెలిపిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. జయచంద్ర మోహన్, అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డా. సాయినాథ్ రెడ్డి, పి హెచ్.సి ల మెడికల్ డాక్టర్లు, ప్రైవేట్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు

(మొదటిపేజీ తరువాయి..)

గ్రామాలైన దాచారం, నానాపురం, కన్నెకల్, చెరువుపల్లి, మాడుగులపల్లి, కుక్కడం, తోపుచర్ల, సీత్యాతండా మొదలగు పలు గ్రామాల రైతులు సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని అద్దంకి-నార్కట్ పల్లి రహదారిపై బైటాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో ఇరు వైపులా నాలుగు కిలోమీటర్ల మేరకు భారీగా వాహనాలు నిలిచి పోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో రంగ ప్రవేశం చేసిన వేములపల్లి, మాడుగులపల్లి ఎస్ఐలు దాచేపల్లి విజయ్ కుమార్, శోభన్ బాబులు తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి ట్రాఫిక్ జామ్ క్లియర్ చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల తహసిల్దార్ అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసి నీరు అందరికీ అందే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నాను విరమించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ మాడుగులపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బొంగరాల నరేష్

**మాడుగులపల్లి, ఆగస్టు 19 (నేటి ఫోకస్ న్యూస్):** మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా బొంగరాల నరేష్ నియమితులైనారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ స్వామి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా బొంగరాల నరేష్ మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్న సేవలను గుర్తించి నాపై నమ్మకం ఉంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి సతీష్, వంటేపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.





# అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

### - ఎమ్మెల్యే శ్రీ గణేష్ రాఖీ కట్టిన సోదరిమణులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 19:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా పికెట్ క్యాంప్ కార్యాలయంలో, నాగినేని సరిత, బ్రహ్మకుమారిస్ సంఘం సభ్యులు, వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ... అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీక గా నిలుస్తుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికి నిజమైన సార్థకత లభిస్తుంది అని అన్నారు. సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అని అన్నారు. తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షిస్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ అని సమాజంలో సోదర భావాన్ని పెంపొందించి, ప్రేమానుబంధాల్ని పెంచే రాఖీపండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించందని ఇప్పటికే ఉచిత బస్సు, 500లకే గ్యాస్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని తెలిపడం జరిగింది తెలిపారు.





# ఘనంగా రాఖీ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల బంధం వెలకట్టలేనిదని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు తమ పుట్టిన ఊర్లకు వెళ్లి అన్నా తమ్ముళ్లకు నుదుటున తిలకం దిద్ది చేతికి రాఖీలు కట్టి తలపై అక్షింతలు వేసి నిండు నూరేళ్లు తమ సోదరులు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటూ ఆప్యాయతలు పంచుకున్నారు.



# అవార్డ్ గ్రహీతకు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

జిల్లా కలెక్టరేట్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ర "కమండేషన్ అవార్డ్" ను అందుకున్న వనపర్తి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శేఖర్ రెడ్డిని సాహితీ కళా వేదిక సభ్యులు సోమవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ వినియోగదారులకు ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు అధికారుల ప్రశంశలు అందుకోవడమేగాక ప్రజల హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు.ఆర్థిక లావదేవీలతో కూడిన బ్యాంకు ఉద్యోగం చాలా బాధ్యతా యుతమైందని చెప్పారు. వృత్తి పరంగా పేద ప్రజలకు ఆర్థికంగా చేయూత నందించడంలో మేనేజర్ శేఖర్ రెడ్డి పాత్ర అభినందించదగినదిగా శంకర్ గౌడ్ పేర్కొన్నారు. బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డిని నిర్వాహకులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్,డి.రాములు, బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాసులు, డా.శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐబి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)-ఆగస్టు 19:**

సంగారెడ్డి పట్టణంలో చార్లెస్ 185 లుయిన్ డాగురె జన్మదినాన్ని స్థానిక (ఐబి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో ) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మరియు పట్టణ అధ్యక్షులు బాలాజీ సతీష్ ఆధ్వర్యంలో, పట్టణ కార్యదర్శి భూమయ్య, పట్టణ కోశాధికారి మురళి, యాదగిరి, ఆంజనేయులు, రాజు,అజయ్ గారు, రాజేష్, సద్గురు, రాజేందర్, వజ్జు, పట్టణ పెద్దమనుషులు ప్రభు, గోపాల్, అప్ప, మాజీ అధ్యక్షులు నర్సింలు, తదితర ఫోటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని.. చార్లెస్ లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి, తనంతరం కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. ఈరోజు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది.

# చివరి భూములకు నీరు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

**- మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి**

మాడుగులపల్లి, ఆగస్టు 19 (నేటి ఫోకస్ న్యూస్)

సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన మూడు నాలుగు సంవత్సరాలల్లో ప్రభుత్వ నిధులతో గాని, సొంత నిధులతో గాని, వరద కాలువ మరమ్మత్తు చేయించుట లేదా కంపచెట్లు తొలగించే ఎటువంటి పని చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పటికిని, కాలయాపన కావొద్దు అని మండల పార్టీ అధ్యక్షులుగా రైతుల సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లకు తెలపగా వెంటనే స్పందించి తమ సొంత నిధుల తో కాలువలో కంపచెట్ల తొలగింపు కాలువ మరమ్మత్తులు చేయడమే కాకుండా నిన్న సాయంత్రం నుంచి పైన



ఉన్నటువంటి తూములన్నిటిని కంట్రోల్ చేసి కాల్వ చివరి వరకు నీటిని అందించే విధంగా అధికారులను ఆదేశించడం జరిగింది. అందుకే రాత్రి నుండి క్రమం గా కాలువలో నీటి మట్టం పెరిగిందనీ అన్నారు. ఇది రైతు సోదరులు గమనించాలని బిఆర్ఎస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మవద్దని బిఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలి అని అన్నారు.



## శ్రీ వేంకటేశ్వర వేదంతా వర్ధిని సంస్కృత కళాశాలలో హయగ్రీవ జయంతి

**ఘనంగా సంస్కృత భాషా దినోత్సవం వేడుకలు**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 19:

తిరుమల తిరుపతి దేవస్థానములచే నిర్వహించబడుచున్న శ్రీ వేంకటేశ్వర వేదంతా వర్ధిని సంస్కృత కళాశాలలో హయగ్రీవ జయంతి, మరియు సంస్కృత భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందని, కళాశాల ప్రధానాచార్యులు డా: బానోత్ సురేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో 96 సంవత్సరాల వయసు గల కళాశాల పూర్వ అధ్యాపకులు అనంగరాచార్యులు ను కళాశాలకు ఆహ్వానించి వారి ఇచ్చిన సందేశాన్ని స్వీకరించి, వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ శర్మ, రామ్మోహన్, అనంత ఆచార్యులు, సుందరేశ్వర్, శ్రీధర్ స్వామి, మాధవి, మరియు పవన్ కుమార్, సత్యనారాయణ కార్యాలయసిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూ 327యూనియన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం



అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఆగస్టు 19

విద్యుత్ శాఖలోని టీజీయుఎస్పిడిసిఎల్ లో 2099 జూనియర్ లైన్మెన్ కార్మికులకు అసిస్టెంట్ లైన్మెన్లుగా పదోన్నతులు ఇచ్చినారుఅందులోభాగంగా, నాగర్ కర్నూల్ డివిజన్లో 76 మంది కార్మికులకు జెఎల్ఎమ్ నుండి ఏఎల్ఎమ్ లు పదోన్నతులు వచ్చినాయి , ఈ పదోన్నతులకు కోసం గత మూడు సంవత్సరాల నుండి ఎదురుచూడడం జరిగింది , కార్మికుల కుటుంబంలో వెలుగులు నింపడానికి కోరిన వెంటనే అనుమతులు ఇచ్చిన మా విద్యుత్ శాఖ మాత్యులు బట్టి విక్రమార్క గారికి మరియు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు అచ్చంపేట సబ్ డివిజన్ ఆవరణలో పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ , ఆనంద్ కుమార్, కృపయ్య , నిరంజన్, బాపనయ్య , శ్రీను , సీతారాం, శంకర్, శివుడు, జానయ్య ఐఎన్టీయూ సి 327 యూనియన్ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## అన్నగా అన్నివేళలా అండగా ఉంటా





**బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 19:

న్యూ బోయినపల్లి న్యూ సిటీ కాలనీ లోని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. జంపన ప్రతాప్ తో పాటు జంపన రవికి వారి సోదరీమణులు సక్కు, సరోజ లు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. అనంతరం జంపన సోదరీమణులకు పాదాభివందనమ్ చేసి ఆశీర్వాదం తీసుకు న్నారు. అదే విధంగా మెప్మా లో విధులు నిర్వహిస్తున్న ఒకటవ మూడవ. ఆరవ వార్డులకు చెందిన పలువురు ఆర్పీ లు జంపాన ప్రతాప్ కు తిలకము దిద్ది రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ తన సోదరీమణు లతో పాటు ఆర్పీ లకు మహిళా సంఘాల సభ్యులకు. మహిళలకు అన్నాగా ఎల్ల వేళా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంజుల, ఇతర ఆర్పీ లు పాల్గొన్నారు.



## బైకులు ఢీ కానిస్టేబుల్ మృతి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ప్రకాష్ న్యూస్ ఆగస్టు 19:



అచ్చంపేట పట్టణ శివారులోని సోమవారం సాయంత్రం రెండు బైకులు ఢీ కొట్టుకోవడంతో కానిస్టేబుల్ పాత్రావత్ శ్రీను నాయక్ (34) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై తెలిపారు. ఇందుకు సంబంధించిన ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.... శ్రీను నాయక్ దోమలపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం డ్యూటీ అనంతరం అచ్చంపేటకు తిరిగి వస్తున్న సమయంలో పట్టణంలో ఉన్న పశువుల సంత దగ్గర ప్రధాన రోడ్డు మార్గంలో రెండు బైకులు ఢీకొట్టుకోవడం పట్ల శ్రీను నాయక్ తలపై బలమైన గాయం కావడం పట్ల రక్తస్రావం అధికంగా కావడంతో సంఘటన స్థలంలోని మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై

## అచ్చంపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఆగస్టు 19:

నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అచ్చంపేట తాలూకా ఫోటో వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఫోటోగ్రాఫర్ అంతా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట తాలూకా ఫోటో యూనియన్ అధ్యక్షుడు కుంభం నారాయణ గౌడ్, కోశాధికారి మధు, ప్రచార కార్యదర్శి పిల్లి




బాలరాజు, కుటుంబ భరోసా ఇంచార్జి ధోని, గిరి, యఫ్ 3 కృష్ణ, బాలు, అఖిల్, వెంకటయ్య, తిరుపతి, రాజు, సలేశ్వరం, మోహన్, శేఖర్, శివ, ప్రసాద్, నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ బండార్ దత్తాత్రేయకు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపిన కొంతం దీపిక

**అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీక : 150వ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 19:

సోదర భావాన్ని పెంపొందించే రాఖీ పౌర్ణమి సందర్భంగా, హర్యానా గవర్నర్ బండార్ దత్తాత్రేయ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన, 150వ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక. సోమవారం నాడు రామ్ నగర్ లోని దత్తాత్రేయ నివాసంలో కంటోన్మెంట్ నియోజకవర్గం 150వ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, మరియు నియోజకవర్గ మహిళలు లు కలిసి దత్తాత్రేయకు రాఖీ కట్టి, రాఖీ




పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రాఖి రక్షాబంధన్







## - కన్నుల పండుగ రాఖీ సంబరాలు..

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఆగస్టు 19:

అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీకే రక్షక బంధన్ సోమవారం రోజున ప్రతి జిల్లాలో నియోజకవర్గాల్లో సంబరాలు అంటే విధంగా రాఖీ పండుగ నిర్వహించుకున్నారు. తోబుట్టువులకు రాఖీ కట్టేందుకు అక్క చెల్లెలు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి రాఖి కట్టి స్వీట్లు తినిపిస్తూ ఆనందంలో మునిగితేలారు. ఎక్కడ చూసినా పండగ వాతావరణం నెలకొంది. రాఖీ, రక్షక బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నా చెల్లెలు లేదా అక్క తమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ చూచకంగా సోదరి రాఖీ అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషమ%శీ%. రాఖీ అనగా రక్షణ బంధమని ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళు జరుపుకునే మహోత్తరమైన పండుగ సందర్భంగా ప్రతి ఇంట్లో సంతోషాలు వెదజల్లయి. చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేది ఈ రాఖి. సాధారణంగా జంధ్యా న్ని ధరించే వారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రి పూజ చేసి కొత్త యజ్ఞోప విత్యాన్ని ధరించి పాతది తీసేస్తారు. రాఖీ పౌర్ణమి రోజు మహిళలు వారి సోదరుల ఇంటికి వెళ్తారు. ముందుగా తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టి తలపై అక్షింతలు వేసి రాఖీలు కట్టే ముందు ఏన బద్దో బలి రాజా దానవేంద్రు మహాబలం తేనత్వ మబి బద్నామి రక్ష మాచల, మాచల అనే శ్లోకాన్ని చదివి రాఖీ కడతారు. రాఖీ కట్టిన తర్వాత తమ సోదరులని ఆశీర్వదిస్తూ అక్షింతలు వేసి రాఖీ కట్టిన సోదరి హారతి ఇచ్చి స్వీట్లు ఒకరికొకరు తినిపించుకుంటారన్నారు.

# రాఖీ పండుగను ఘనంగా నిర్వహించిన పులిమామిడి మమత రాజు దంపతులు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( సదాశివపేట టౌన్) ఆగస్ట్ :19

సదాశివపేట పట్టణం, గురునగర్ కాలనీలోని తన నివాసంలో తన కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పండుగను పులిమామిడి దంపతులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. తన కుమార్తె మాధవి తన కుమారుడు పులిమామిడి మనోజ్ కి రాఖీ కట్టి మిఠాయిలను తినిపించడం జరిగింది. తదుపరి తమ్ముడికి అక్క ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగింది. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు అన్నదమ్ములకు, మిత్రులందరికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రాఖీ పండుగ అనేది



సోదరీ సోదరుల ప్రేమకు ప్రతీక అని, ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలోని ప్రజలు మాత్రమే జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు జరుపుకుంటున్నారని చిన్నా పెద్దా, పేద ధనిక తేడాలు లేకుండా అందరూ రాఖీ ఫెస్టివల్ ను జరుపుకుంటున్నారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుంది. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రాఖీ ద్వారా తెలియజేస్తారని వారు అన్నారు. తెలంగాణ ప్రజలందరూ కూడా ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో తన సతీమణి పులిమామిడి మమత, తన తల్లి బాగమ్మ మరియు వారి అక్కాచెల్లెళ్ళు, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, ఆనంద్, ప్రవీణ్, తాలెల్మ రాము, జిజ్జు, నాగరాజు, మహేష్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి నివాసంలో రక్షాబంధన్





ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) ఆగస్టు :19

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి నివాసంలో రక్షాబంధన్ సందర్భంగా మహిళ సోదరీమణులు లిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి రాఖీ కట్టడం జరిగింది అంజి రెడ్డి మాట్లాడుతూ రక్షా బంధన్ పండుగ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక నిబద్ధతతో ఎప్పటికీ నమ్మకం, ప్రేమ బాధ్యత యొక్క అందమైన బంధం, రక్షా బంధన్ మీకు కలిగించే అన్ని ఆనందాలను కోరుకుంటున్నాను. అందరికీ ఆరోగ్యం, అదృష్టం శ్రేయస్సు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రపురం డివిజన్ మహిళా అధ్యక్షులు బసమ్మ, భారతీ నగర్ డివిజన్ అధ్యక్షులు గీత, జిల్లా కార్యదర్శులు రజిని, శ్రీలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.



# సర్వేజనా సుఖినోభవంతు... పద్మశాలి కుల దైవ విశేష పూజలు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) ఆగస్టు :19




సంగారెడ్డి జిల్లా బీరంగూడ మండల కేంద్రంలో పద్మశాలి సంఘ నేతల ఆధ్వర్యంలో రాఖి పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి పద్మశాలి భవనంలో విశేష పూజలు జరిగాయి. మొదటగా పద్మశాలి కుల దైవాన్ని పూజించారు. అనంతరం, హెూమ పూజలు నిర్వహించారు. పద్మశాలి నేత బిజెపి రాష్ట్ర నాయకులు ఆదెల్లీ రవీందర్ మాట్లాడుతూ.. సర్వేజనా సుఖినోభవంతు బీరంగూడ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలను కాపాడాలని హెూమపూజ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పూజల అనంతరం వచ్చిన పద్మశాలి సంఘ నేతలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంజరం స్వీకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, బిజెపి కార్యకర్తలు, గ్రామస్తులు, వేద పండిత పూజారులు, బీరంగూడ ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశిపేట టౌన్)ఆగస్ట్ :19

సదాశివపేట పట్టణంలో సోమవారం ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు నాగుల విజయకుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించిన యువత ఉద్యోగాలు రాక చాలామంది ఫోటోగ్రాఫర్ గా మారుతున్నారన్నారు. లక్షల పెట్టుబడులు పెట్టి నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలంటే ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీ రుణాలు అందించి ఫోటోగ్రాఫర్ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయ చింతన్, గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, కోశాధికారి కర్ణాకర్, పిఆర్ఓ సత్తిబాబు, సలహాదారులు రాఘవేందర్, సభ్యులు దేవదాస్, మధు, నరేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ గణేష్ దేవాలయం ద్వితీయ శతాబ్ది వార్షికోత్సవ వేడుకలు

- శతాబ్ది సందర్భంగా మహా కుంభాభిషేకం
- ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 19:**

సికింద్రాబాద్ శ్రీ గణేష్ దేవాలయం ద్వితీయ శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. 200 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మహా కుంభాభిషేకన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. శ్రీగణేష్ కు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు మరియు అధికారులు. శ్రీగణేష్ మాట్లాడుతూ... ఈ మహా కుంభాభిషేకంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్న అని అన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ సత్యనారాయణ, సదానంద గౌడ్, అశోక్, వినోద్, శ్రీశైలం, బద్రీనాథ్ యాదవ్, తేజ్ పాల్, సంకి రవీందర్, ఆర్డి నగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, మరియు ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.







## అక్కా తమ్ముళ్ల, అన్న చెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రక్షాబంధన్

**నేటి ఫోకస్ న్యూస్ (మాటేడు, మహబూబాబాద్)-ఆగస్టు 19:**

దేశ వ్యాప్తంగా నిన్న "రాఖీ పండుగ" సంబరాలు అంబరాన్నంటాయి. అక్కలు తమ్ముళ్లకి, అన్నలకి చెల్లెళ్లు రాఖీలు కట్టి, స్వీట్లు పంచుకున్నారు, ఆడపడుచులకు బహుమతులు అందజేసుకున్నారు.

# తీజ్ ఉత్సవాలు

**హనుమకొండ, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 19:**

హనుమకొండ గుండ్ల సింగారంలో తీజ్ ఉత్సవాలు మంగళవారం రోజున మొదలవుతుంది తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ ఏక్ జాత్-ఏక్ వాత్ -ఏక్ వాట్ గ్రేటర్ వరంగల్ లోని బాలాజీ బంజారా కాలనీ బంజారా కుటుంబం ఒకే వేదికపై మన సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తిగా చేస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గోర్ బంజారా పవిత్ర పండుగ అయినా తీజ్ ఉత్సవాలను రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ తీజ్ ఉత్సవాల జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా రాజు నాయక్ మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగ్ లాల్ ముఖ్య సలహాదారులు పోరిక ఈశ్వర్ సింగ్ మూడవత్ రామచంద్రు నాయక్ గుగులోతు హనుమంతు భూక్య మోహన్ నాయక్ మాలోతు పులి గుగులోతు శ్రీనివాస్ అజ్మీరా వెంకటేష్ శ్రీను ఈశ్వర్ మురళి రాజేందర్ ధర్మానాయక్ వెంకయ్య నాయక్ ఈశ్వర్ సింగ్ చోక్లా నాయక్ లాలూ నాయక్ కిషన్ మంజీ నాయక్ శంకర్ శ్రీనివాస్ వెంకన్న లావుడియా వీరా నాయక్ బానోత్ హరిలాల్ రాందాస్ పాన్య నాయక్ రమేష్ నాయక్ రాజు నాయక్ దేవ్ సింగ్ నాయక్ బాలు నాయక్ రవినాథ్ జాట్ మాల్ నాయక్ పతాన్ నాయక్ తారాచంద్ హరి సింగ్ నాయక్ శివాని స్వాతిక మొదలైన వారు పాల్గొనడం జరిగింది కావున ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై తీజ్ తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులందరూ నిర్ణయించడం జరిగింది. కావున రేపు మంగళవారం రోజు సాయంత్రం ఆరు గంటల నుండి కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని కోరడం జరిగింది.





# రక్షక బటుల నిలయంలో ఘనంగా రాఖీ సంబరాలు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)-ఆగస్టు 19:**

వికారాబాద్ జిల్లా, మోమిన్ పేట్ మండలము రక్షక బటుల నిలయంలో సోమవారం ఘనంగా రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా మహిళా పోలీసులు కలిసి ఎస్సై అరవింద్, ఏఎస్ఐ పుండరికం, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ లకు అందరికీ మహిళా పోలీస్ సిబ్బంది రాఖీలు కట్టి, రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంచుకున్నారు.

# రుణమాఫీ పరిష్కారానికి వ్యవసాయ అధికారుల నియామకం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**



రైతు రుణమాఫీ సమస్యలను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారులను నియమిస్తూ పిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వారికి కేటాయించిన మండల వ్యవసాయ కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలోని వివిధ మండలాల రైతులు రుణమాఫీ కాకుంటే నిర్దేశించిన ధ్రువపత్రాలను వెంట తీసుకువెళ్లి సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.



# బంజారా నగర్‌లో అన్నదానం

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 19:**

తొర్రూర్ మున్సిపాలిటీ 5వ వార్డులోని బంజారా నగర్ లో తీజ్ పండగ వేడుకల సందర్భంగా ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధారావత్ విమల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ ధరావత్ సునిత జై సింగ్‌తో కలిసి విమల అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్నదానం చాలా గొప్పది అన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కృష్ణ, అన్నదాతలు జగదీష్, దినేష్, సుధీర్, జయపాల్, శ్రీనివాస్, స్థానికులు గణేష్, బాలాజీ, ప్రశాంత్, దేవేందర్, దేవు, చందా నాయక్, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.